క్లుప్తంగా

బీసీలను విమర్శిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న నాయకులు

గంగాధర: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీసీలను విమర్శిస్తే ఊరుకోబోమని మున్నూరుకాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్, నాయకులు సామంతుల శ్రీనివాస్, గంట కిషన్, పులిచర్ల లక్ష్మీ నర్సయ్య అన్నారు. శనివారం గంగాధరలో విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యపై పీసీసీ అధ్యక్షుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రచారం

చొప్పదండి: రామడుగు మండలం పందికుంటపల్లి, కుర్మపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పందికుంట పల్లి సర్పంచ్ ముగుళ్ల ఎల్లయ్య బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కోల రమేశ్, హరీశ్ పంజాల శ్రీనివాస్, కాడె శంకర్, లక్ష్మణ్, నర్సింగం, మారుతి, శ్రీనివాస్, రాజు, శంకర్, బాబు, భువన్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ శనివారం గ్రామంలోని ప్రధాన రోడ్డుపై గ్రామస్తులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఐదేళ్లుగా డబుల్ రోడ్డు నిర్మిస్తామని చెబుతున్నారని, ఇప్పుడు రోడ్డు కోసం వేసిన కంకర తేలడంతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. లక్ష్మీపూర్ పంప్ హౌజ్‌కు రోడ్డుపై నుంచి భారీ వాహనాలు వెళ్తుండగా దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నామన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరారు. బత్తుల లక్ష్మీనారాయణ, అప్పిడి లక్ష్మారెడ్డి, కాశవేని కొమురయ్య, శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మయ్య, రాజనర్సు, సత్యం రావు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తొలగించండి



ఇంటి ముందు నుంచి ఉన్న విద్యుత్ తీగలు

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటలో ఇంటి సమీపం నుంచి ఉన్న విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందని, ట్రాన్స్‌కో అధికారులు వెంటనే వైర్లను తొలగించాలని గ్రామానికి చెందిన ప్రభాకర్ కోరుతున్నాడు. స్థానిక గ్రామ పంచాయతీ ముందుగల ప్రధాన రోడ్డు పక్కన విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపాడు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

యువకుడి అదృశ్యం



రాజు

జమ్మికుంట (హుజూరాబాద్): మండలంలోని మానేరు ఇసుక క్వారీలో ఉపాధి కోసం వచ్చిన ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. పట్టణ సీఐ రమేశ్ వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందిన అలకుంట రాజు జీవనోపాధి కోసం తన నానమ్మ మల్లమ్మతో క్వారీలో పని చేసేందుకు వచ్చారు. మూడునెలల క్రితం రాఘవపేటకు వెళ్తానని నానమ్మకు చెప్పి వెళ్లాడు. కానీ ఇంటికి చేరలేదు. దీంతో మూడు నెలలుగా రాజు ఆచూకీ కోసం బంధువులు ఇతర ప్రాంతాల్లో వెతికినా లభ్యం కాలేదు. మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



జమ్మికుంట: శివాలయంలో బతుకమ్మలతో మహిళలు



గంగాధర: బతుకమ్మ ఆడుతున్న గర్శకుర్తి సరస్వతీ విద్యాలయం విద్యార్థులు

సంబరంగా ఎంగిలిపూల బతుకమ్మ

తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు శనివారం మానకొండూర్, హుజూరాబాద్, చొప్పదండి నియోజవర్గాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి రామరామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీ రామ ఉయ్యాలో.. చిత్తూ చిత్తూ చిత్తూల బొమ్మ. శివుడి ముద్దుల గుమ్మా అంటూ సంబరంగా ఆడిపాడారు. అనంతరం ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సమీప వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

- తిమ్మాపూర్/ హుజూరాబాద్/ హుజూరాబాద్ రూరల్/ మానకొండూర్/గంగాధర/జమ్మికుంట/చిగురుమామిడి/ సైదాపూర్ :



హుజూరాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హుజూరాబాద్‌రూరల్ : చెల్పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిగురుమామిడి: ఇందుర్తిలో ..



హుజూరాబాద్‌రూరల్ : శాలపల్లిలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు



సైదాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తిమ్మాపూర్ : శ్రీహోమ్స్ కాలనీలో..



హుజూరాబాద్ రూరల్ : శాలపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మానకొండూర్ : ఖాదర్‌గూడెంలో..

ప్రజా సంక్షేమానికే గ్యారంటీ పథకాలు



గ్యారంటీ కార్డులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గన్నేరువరం: మండలకేంద్రం శనివారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో విఫలమైందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునిల్, సర్పంచ్ చింతలపల్లి నర్సింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కూన కొమురయ్య, పర్శరాం, వేదిరె విజేందర్, రాజిరెడ్డి, శ్రీకాంత్, రంగనవేని అజయ్, శేఖర్, నవీన్, శ్రీమాన్ పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలి



నిరసన తెలుపుతున్న బాధితులు

శంకరపట్నం: గృహలక్ష్మి పథకంలో పేదలకు అన్యాయం జరిగిందని శనివారం మండలంలోని ధర్మారంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో దళిత కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయకుండా బీఆర్‌ఎస్ కార్యకర్తలకు మంజూరు చేశారని ఆరోపించారు. అధికారులు అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. దేవమ్మ, లచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

మానకొండూర్: గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గకేంద్రంలో గురుపూజోత్సవం జరిగింది. మండలంలోని వేద హైస్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గూపాల మమత ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికకాగా హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యాం సుందర్ రెడ్డి, కో ఆర్డినేటర్ సుధారాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

గౌడల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



బీఆర్‌ఎస్‌లో చేరిన గౌడ కులస్తులతో కౌశిక్ రెడ్డి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: గౌడల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రమేశ్, గౌడ కులస్తులు శనివారం పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. నీరా పాలసీ విధానం, ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి మృతిచెందిన వారికి రూ.5లక్షల బీమా అందిస్తున్నారన్నారు. మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నారను. ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మడిపల్లి గౌడసంఘం అధ్యక్షుడు కొండపాక రమేశ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇస్తామని, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు ఒల్లాల చిరంజీవి, నాయకులు పల్లెర్ల కొమురయ్య, నాగపూరి సదానందం, నాగరాజు, పబ్బు కృష్ణమూర్తి, మాచేర్ల నాగేశ్, కొండపాక సదానందం, రామకృష్ణ, సోమారాపు రాజు, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

హుజూరాబాద్‌రూరల్ : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని బొత్తలపల్లి, జూపాక, కనుకులగిద్దె, ధర్మరాజుపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

సీఎం సభను విజయవంతం చేయాలి



కొండాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం సీఎం కేసీఆర్ పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని కొండాపూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సుందరగిరి, ఉల్లంపల్లి, బొమ్మనపల్లి, నవాబుపేట, పలు గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దపల్లి భవాని అరుణ్‌కుమార్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్, గ్రామ ఇన్‌చార్జి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మిట్టపెల్లి మల్లేశం, నాయకులు పెద్దపల్లి రవీందర్, చీకుట్ల సది, యాదగిరి, కుమార్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రవల్లికది ప్రభుత్వ హత్యే

- టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం



మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

గంగాధర: హైదరాబాద్‌లో గ్రూప్ పరీక్షలకు సిద్ధమవుతూ ఆత్మహత్యకు పాల్పడిన ప్రవల్లికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని మధురానగర్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసినా డీఎస్సీ, గ్రూప్స్ ఉద్యోగ పరీక్షలు నిర్వహించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం యువత ఆత్మహత్యలు చేసుకుంటే, నేడు ఉద్యోగాల కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందని, ఉద్యోగాల నోటిఫికేషన్‌ను విడుదల చేస్తుందని యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. సమావేశంలో నాయకులు బొమ్మరవేని తిరుపతి, రమణారెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, వీరేశం, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సిబ్బందికి సన్మానం



సన్మానిస్తున్న చైర్మన్ వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి: జాతీయ స్థాయిలో చొప్పదండి పీఏసీఎస్ మొదటి స్థానంలో నిలిచేందుకు సిబ్బంది చూపిన అంకితభావమే కారణమని జాతీయ ఉత్తమ పీఏసీఎస్ అవార్డు గ్రహీత వెల్మ మల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని పీఏసీఎస్ ముందు శనివారం పీఏసీఎస్ వ్యవస్థాపక చైర్మన్ కళ్లెం మల్లారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. చొప్పదండి పీఏసీఎస్‌కు జాతీయస్థాయి ఉత్తమ అవార్డు వరుసగా వచ్చిన సందర్భంగా సిబ్బందిని చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఇదే ఒరవడిని కొనసాగించి ఏటా జాతీయస్థాయి ఉత్తమ పీఏసీఎస్‌గా ఎంపికయ్యేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన మండలంలోని కొలిమికుంటకు చెందిన కొమ్ము నవదీప్‌కు రూ. 5వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ముద్దం మహేశ్‌గౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

బెంబేలెత్తిస్తున్న వీధికుక్కలు

మండలంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రోజుకో గ్రామంలో చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తూ బెంబెలెత్తిస్తున్నాయి. మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోదగంతో రోజురోజుకూ కుక్కల బెడద ఎక్కువైంది. రెండేళ్లుగా పదుల సంఖ్యలో చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. పట్టణంలోని ధర్మారం రోడ్డులోని బజాజ్ షోరం సమీపంలో శనివారం విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు దూస లక్ష్మీ నారాయణ కుక్కలదాడిలో గాయపడ్డాడు. శుక్రవారం గుమ్లాపూర్‌లో చిన్నారి సైతం గాయపడింది. వివిధ పనులు నిమిత్తం బయటకు వెళ్లాలంటే ఎప్పుడు మీదపడి దాడి చేస్తాయోనని వాహనదారులు జంకుతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

- చొప్పదండి



గాయపడిన లక్ష్మీ నారాయణ

బీఆర్‌ఎస్‌లో చేరిక

మానకొండూర్: మండలంలోని కొండపల్కలకు చెందిన ఎంపీటీసీ గట్టు రజిత శ్రీధర్ శనివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.